స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ



విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపీ ఈటల

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీ రోడ్డు నెంబర్ 1లో ఛత్రపతి ధర్మరక్షణ సేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివేకానంద విగ్రహాన్ని శుక్రవారం ఎంపీ ఈటల రాజేందర్ బీజేపీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. దేశ కీర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన ఘనత వివేకానందకు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఛత్రపతి ధర్మరక్షణ సేన అధ్యక్షులు వేణుగోపాల్, నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూహెచ్‌లో బోర్డ్ ఆఫ్ స్టడీస్ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఉప కులపతి టి. కిషన్ కుమార్ రెడ్డి

బాలానగర్: ఇంజినీరింగ్ విద్యలో సిలబస్ మార్పులపై రెండవ రోజు సమావేశం నిర్వహించారు. రెగ్యులేషన్-2025 సిలబస్‌లో కోర్ ఇంజినీరింగ్ విద్యపై చర్చించారు. నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేయాలని జేఎన్‌టీయూ ఉప కులపతి టి. కిషన్ కుమార్ అన్నారు. నూతన సిలబస్ 2025-26 విద్యా సంవత్సరం నుంచి అమలులోకి రానుంది. అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థుల సత్తా పెంచేలా కోర్సులు రూపొందించబడ్డాయని పేర్కొన్నారు. 164 క్రెడిట్లల్లో 4 క్రెడిట్లను తగ్గించుకునే అవకాశం ఉంది. ఏదైనా తప్పని సరి పరిస్థితులోల ఒక మిడ్ పరీక్ష రాయకపోయిన విద్యార్థికి మరోసారి పరీక్ష రాయడానికి అవకాశం ఇస్తారు. ఈ పరీక్ష కంప్యూటర్ ద్వారా నిర్వహిస్తారు. అదే విధంగా గణిత ల్యాబ్‌లో నైపుణ్యం పెంపొందించే విధంగా సిలబస్‌లో మార్పులు ఉన్నాయని తెలిపారు. సమావేశంలో ప్రొఫెసర్లు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

సీతారామరాజు స్ఫూర్తితో ముందుకెళ్లాలి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి: అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో నేటి యువత ముందుకెళ్లాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ముమ్మిడివరం ఎమ్మెల్యే సుబ్బురాజు అన్నారు. కేపీహెచ్‌బీ రోడ్డు నెంబర్ 1లోని సీతారామరాజు స్పోర్ట్స్ గ్రౌండ్‌లో జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన ధీరుడని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ బాబురావు, నాయకులు శ్యామలరాజు, కిరణ్ వర్మ, భీమరాజు, ప్రభాకర్ గౌడ్, స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఉషా ముళ్లపూడి రోడ్డులో..

ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని ఉషా ముళ్లపూడి కమాన్ వద్ద అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పీఏసీ చైర్మన్ గాంధీ మాజీ ఎమ్మెల్సీ రుద్రరాజు పద్మరాజు, కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావుతో కలిసి నివాళులర్పించారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసిన మహనీయుడు సీతారామరాజు అని అన్నారు. అదేవిధంగా ఏఎస్ రాజు నగర్‌లో కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు విద్యా కల్పన ఏకాంత్ గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దయాకర్‌రెడ్డి, సంపంగి యాదగిరి, బొట్టు శ్రీను, షాలిని, తదితరులు పాల్గొన్నారు.



స్పోర్ట్స్ గ్రౌండ్‌లో సీతారామరాజు విగ్రహం వద్ద నివాళులర్పించిన ఎమ్మెల్యే కృష్ణారావు



ఉషాముళ్లపూడి కమాన్ వద్ద.. పీఏసీ చైర్మన్ గాంధీ, మాజీ ఎమ్మెల్సీ రుద్రరాజు పద్మరాజు

నెక్సస్ మాల్‌లో మలబార్ గోల్డ్ షోరూం ప్రారంభం



షోరూంను ప్రారంభిస్తున్న మలబార్ గోల్డ్ చైర్మన్ ఎంపీ అహ్మద్ తదితరులు

మూసాపేట: కేపీహెచ్‌బీ కాలనీలోని నెక్సస్‌మాల్‌లో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంను శుక్రవారం మలబార్ గోల్డ్ చైర్మన్ ఎంపీ అహ్మద్ ప్రారంభించారు. 1993లో స్థాపించిన మలబార్ గోల్డ్ సంస్థ 13 దేశాల్లో 400 ఔట్‌లెట్లతో వినియోగదారుల అభిమానాన్ని చూరగొందని తెలిపారు. వివిధ సంప్రదాయ డిజైన్లతో తక్కువ ధరకు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఇండియా ఆపరేషన్స్ మలబార్ గోల్డ్ మేనేజింగ్ డైరెక్టర్ ఓ. అషర్, గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నిషద్, డైరెక్టర్ ఫైజల్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సబిహా బేగం

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ ఏ బ్లాక్‌లో శుక్రవారం రూ.12 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పనులను కార్పొరేటర్ సబిహా బేగం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజల అవసరాలు, అభ్యర్థనలు అన్నిటికి ప్రాధాన్యతనిస్తూ సమస్యలు పరిష్కరించడమే ధ్యేయంగా పని చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహ్మద్ గౌసుద్దీన్, జలమండలి అధికారులు సయ్యద్ అబ్దుల్ జాకీ, జలమండలి సిబ్బంది రమేష్, రియాజ్, అస్లాం, హమీద్, మల్లేష్, నరసింహారెడ్డి, తాతారావు, రహీం, అక్రం, కాలనీ వాసులు పాల్గొన్నారు.

పెంచిన బస్ చార్జీలు తగ్గించాలి

కూకట్‌పల్లి: పెంచిన బస్ చార్జీలను వెంటనే తగ్గించాలని యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బ్యాగరి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కూకట్‌పల్లి ప్రభుత్వ కళాశాల వద్ద నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థుల బస్ పాసులను పెంచిన చార్జీల నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. చార్జీలు తగ్గించకుంటే పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

శాకాంబరి దేవిగా అమ్మవారు

పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు



ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీలోని మల్లికార్జున భ్రమరాంబ దేవాలయంలో శుక్రవారం ఆషాఢ మాసం సందర్భంగా అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో శాకాంబరి దేవిగా అలంకరించారు. ప్రత్యేక పూజలు చేశారు. మహిళా భక్తులు భారీ ఎత్తున పాల్గొని సామూహిక కుంకుమార్చన, లలిత సహస్రనామార్చన చేశారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. కూరగాయాలతో శనివారం అన్నదానం నిర్వహించనున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, ఆలయ ధర్మకర్త శ్యామల భాస్కర్‌రెడ్డి, ప్రధానార్చకులు అఖిలేష్ శర్మ, నాయకులు సతీష్ రావు, సమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న భక్తులు

నల్లపోచమ్మ దేవాలయంలో..

నల్లపోచమ్మ ఆలయంలో అమ్మవారికి శాకాంబరి దేవిగా ప్రత్యేక అలంకరణతో పాటు పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహిక కుంకుమార్చన చేశారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి కట్టా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఘనంగా వంగవీటి మోహన రంగా జయంతి



పూలమాలేసి నివాళులర్పిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావు



కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాప్ వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి: వంగవీటి మోహన రంగా పేదల నాయకుడని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. తెలంగాణ కాపు సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం కూకట్‌పల్లి, బాలాజీనగర్‌లో నిర్వహించిన జయంతి కార్యక్రమానికి ఆయన హాజరై విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఆయన స్ఫూర్తితో ఐక్యంగా ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీకాలనీలో...

కేపీహెచ్‌బీకాలనీలోని టెంపుల్ బస్టాప్ వద్ద, బాలాజీనగర్‌లో ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పూలమాలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ బాబురావు, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, నాయకులు భరత్ కుమార్, వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

పీఏసీ చైర్మన్ గాంధీ

ఆల్విన్‌కాలనీ: విద్యార్థులు దాతల సేవలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ అన్నారు. హైదర్‌నగర్ డివిజన్ పరిధి నందమూరి నగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్నర్ స్టోన్ కంపెనీ సౌజన్యంతో సీఎస్ఆర్ ఫండ్స్ 20 లక్షల రూపాయలతో నిర్మించిన రెండు అదనపు తరగతి గదులు, పాఠశాల డయాస్‌ను శుక్రవారం కార్పొరేటర్‌లు నార్నే శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజం కోసం ఏదో చేయాలనే తపన వల్ల సమాజహితం, సమాజ సేవలు చేయటం చాలా గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో కార్నర్ స్టోన్ కంపెనీ సంస్థ ప్రతినిధులు అభిషేక్ గుప్తా, ఉషశ్రీ, హర్ష పీటర్, కిరణ్, భార్గవి, గవిర్నేని ఏవీపీ, నిహాల్ పవన్, సురేంద్ర, రాము, చిరంజీవి, వెంకటేష్, శ్రీనివాసన్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అదనపు తరగతి గదులను ప్రారంభిస్తున్న పీఏసీ చైర్మన్ గాంధీ

ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి



పూలమాలేసి నివాళులర్పిస్తున్న నాయకులు

ఓల్డ్ బోయిన్‌పల్లి: తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయమని టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి అన్నారు. శుక్రవారం దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా అంజయ్యనగర్‌లో కురుమ సంఘం ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఆయన స్ఫూర్తిని నేటి తరం కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో మల్లేష్, ఐలేష్, బెల్లం ఐలయ్య. లింగం, బీజేపీ జిల్లా నాయకులు తిరుపతి, మక్కాల నర్సింగ్‌రావు, కాంగ్రెస్ నాయకులు కనకరాజు యాదవ్, మల్లికార్జునయాదవ్, బీఆర్ఎస్ నాయకులు కర్రె జంగయ్య, పోచయ్య. ఎమ్మార్పీఎస్ నాయకులు కిషన్, మంద మధుకర్, బ్యాగరి నర్సింహ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బాషిపాక నాగమణి, యాదగిరి, కుమార్ యాదవ్, మోజస్, పరశురాములు, మల్లేష్, యాకయ్య పాల్గొన్నారు.

